జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528


రంగారెడ్డి | శుక్రవారం 3 ఏప్రిల్ 2026 | సంపుటి : 16 | సంచిక : 250 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే

- రాజ్యసభలో తెలంగాణ ఎంపీల డిమాండ్
- రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ
- తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ ఎంపీలు
- 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదన్న రేణుకా చౌదరి



అమరావతి

రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలు కాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా - మిగతా3లో



# అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది

- అసెంబ్లీ ఎన్నికలు రద్దు చేసి బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ కుట్ర
- మరికొద్ది రోజుల్లో బంగాల్ శాసనసభ ఎన్నికలు
- భారతీయ జనతా పార్టీపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపాటు
- బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్రపన్నుతోందని విమర్శలు



## రక్షణ ఎగుమతుల్లో భారత్ రికార్డు

- 2025-26లో రూ.38,424 కోట్ల విలువైన ఉత్పత్తులు సరఫరా
- రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయి
- ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఇండియా

## మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణకు

# అడ్డంకులు లేవు!

- ఎన్‌జీటీలో ప్రభుత్వానికి ఊరట
- మూసీ ప్రాజెక్టుపై ఎన్‌జీటీలో ప్రభుత్వానికి ఊరట
- గాంధీ సరోవర్‌ను వ్యతిరేకిస్తూ ఎన్‌జీటీలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిటిషన్
- పర్యావరణ అనుమతి తీసుకోలేదంటూ వేసిన పిటిషన్ కొట్టివేత



హైదరాబాద్

మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) ఊరటనిచ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా గాంధీ సరోవర్ నిర్మాణం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి తమిళవాడు రాష్ట్రంలోని చెన్నైలోని నేషన్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ డిస్మిస్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన ట్రైబ్యునల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని పేర్కొంది. కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేమని, పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్ విఫలమయ్యారని - మిగతా3లో

## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ
- ఏప్రిల్ 16 నుంచి 18 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ






## డీఎంకే, బీజేపీలు ఒకటే

- కరూర్ తొక్కిసలాట, జననాయగన్ విడుదల విషయంలో కుట్ర
- నామినేషన్‌కు ముందు రోడ్ షో నిర్వహించిన విజయ్
- వచ్చే ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యే ప్రధాన పోటీ అని వ్యాఖ్య



## యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు

- "ఈ ఎన్నికల్లో బీజేపీ- ఎన్‌డీఏకు మద్దతు పెరుగుతోంది
- ఈసారి కేరళలో కొత్త ప్రభుత్వం
- ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోంది
- ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు

## కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు

# ప్రజల హక్కు

- కేరళంలో పినరాయి విజయన్ హయాం ముగిసింది
- ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలవుతుందన్నారు.
- 88గ్యారంటీలపై సందేహాలుంటే తెలంగాణకు రండి
- మోదీ బ్రదర్స్.. పినరాయి కేసీఆర్‌ల మధ్య పోలికలు
- దేవుడి స్వంత రాష్ట్రంలో దేవుడి ఆస్తికీ రక్షణ లేదు
- కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్.. విజయన్ కుటుంబాలు
- యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

సీఎం మాట్లాడుతూ అవినీతి.. కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్..విజయన్ కుటుంబాలు. కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు ప్రజల హక్కు యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కొచ్చి యూడీఎఫ్ ప్రకటించిన గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వారు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి..తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు. - మిగతా3లో

## మత్తును చిత్తు చేయడానికి

# ఈగల్ ఫోర్స్ వినూత్న ప్రయోగం

- ఏఐ టెక్నాలజీతో మూడు టూల్స్
- మాదకద్రవ్యాల నిరోధానికి కృత్రిమ మేధ యుద్ధం
- మూడు టూల్స్‌ను అందుబాటులోకి తెచ్చిన ఈగల్
- ఆంగ్లంతో పాటు తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లోనూ వెబ్‌సైట్స్
- మాదకద్రవ్యాల సందేహాల నివృత్తి




హైదరాబాద్

మత్తు బారిన పడిన తర్వాత యువతను నియంత్రించడం మాదకద్రవ్యాల రవాణాదారుల పని పట్టడం దానితో పాటే మత్తు ముఠాల నెట్‌వర్క్‌ను అంతం చేయడం. ఇలాంటి పనులన్నీ దర్యాప్తు సంస్థలు సాధారణంగా చేసేవే. కానీ తెలంగాణ ఎలైట్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా - మిగతా3లో




## న్యాయాధికారులనే నిర్బంధిస్తారా?

- బంగాల్ ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- దీనిపై వివరణ ఇవ్వాలంటూ హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ!



## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అస్సోం సీఎం ల్యాండ్ ఏటీఎంను నడుపుతున్నారు
- పేదల భూములు లాక్కొని కార్పోరేట్లకు కట్టబెడుతున్నారు
- కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

## ఇరాన్ సహా అన్ని దేశాలతో టచ్‌లోనే




- హర్మూజ్‌పై యూకే చర్చలు.. భారత్‌కు ఆహ్వానం
- స్వేచ్ఛాయుత, సురక్షిత హర్మూజ్‌ను కోరుకుంటున్నాం
- ఐరాసలో బహ్రెయిన్ తీర్మానంపై భారత్ కీలక స్పందన
- ఇరాన్‌లోని 204 మంది భారతీయులను కాపాడాం
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

# ఇరాన్ సహా అన్ని దేశాలతో టచ్‌లోనే

హర్మూజ్ జలసంధిని తెరిపించే అంశంపై చర్చల కోసం భారత్ సహా పలు దేశాలను యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఆహ్వానించిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. గురువారం సాయంత్రం వర్చువల్‌గా జరగనున్న ఈ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి పాల్గొంటారని తెలిపారు. దిల్లీలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన తెలియజేశారు. ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ, ఇతర ఇంధన ఉత్పత్తులతో కూడిన భారత నౌకలను సురక్షితంగా, అంతరాయం లేకుండా దేశానికి తీసుకొచ్చే అంశంపై ఇరాన్ సహా ఇతర దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ సంప్రదింపుల ఫలితంగానే గత కొన్ని రోజుల వ్యవధిలో 6 భారతీయ నౌకలను సేఫ్‌గా హర్మూజ్ జలసంధిని దాటించగలిగామని రణధీర్ జైస్వాల్ చెప్పారు. అందుకే అన్ని సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోందన్నారు.

**'స్వేచ్ఛాయుత, సురక్షిత హర్మూజ్ కోరుకుంటున్నాం'**

హర్మూజ్ జలసంధి మీదుగా రాకపోకలు సాగించే నౌకలపై ఇరాన్ దాడులను ఖండిస్తూ బహ్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. భారత్ సైతం అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సముద్ర మార్గంలో వాణిజ్య నౌకల రవాణాకు స్వేచ్ఛాయుత, సురక్షిత పరిస్థితులు ఉండాలని కోరుకుంటుందని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. హర్మూజ్ మీదుగా స్వేచ్ఛాయుత, సురక్షిత స్థితిలో నౌకల రాకపోకలు జరగాలి అనే దానికి భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మొదటి నుంచీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతోందన్నారు. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. దీన్నిబట్టి ఐక్యరాజ్యసమితి చర్చలో ఉన్న బహ్రెయిన్ తీర్మానంపై భారత్‌కు ఎలాంటి వైఖరి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ తీర్మానం ప్రాతిపదికన పశ్చిమాసియా యుద్ధంలోని



సంబంధిత దేశాలతో ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని సభ్యదేశాలు సంప్రదింపులు జరుపుతున్నాయని రణధీర్ జైస్వాల్ గుర్తు చేశారు.

**'ఇరాన్‌లోని 204 మంది భారతీయులను కాపాడాం'**

"గల్ఫ్ ప్రాంత దేశాల్లో దాదాపు 1 కోటి మంది భారత పౌరులు ఉన్నారు. వాళ్లంతా సేఫ్‌గానే ఉన్నారు. ఆయా దేశాల్లోని భారత పౌరులతో భారత ఎంబసీలు టచ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని భారత ఎంబసీలు, భారత నౌకాయాన శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయి. భారత పౌరుల భద్రత, ప్రయోజనాల పరిరక్షణ కోసం మేం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గల్ఫ్ దేశాల్లో, హర్మూజ్ జలసంధి వద్ద చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఇరాన్‌లోని 204 మంది భారతీయులను భూ సరిహద్దు మార్గంలో అజర్ బైజాన్‌కు పంపాం. వాళ్లంతా అక్కడి నుంచి భారత్‌కు బయలుదేరారు. వీరిలో కొందరు ఇప్పటికే మన దేశానికి చేరుకున్నారు. ఇంకొందరు మార్గం మధ్యలో ఉన్నారు. అక్కడి భారత ఎంబసీ చొరవతోనే ఇది సాధ్యమైంది. ఈక్రమంలో అజర్ బైజాన్ ప్రభుత్వం మనకు బాగా సహకరించింది. అందుకుగానూ భారత ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం. పశ్చిమాసియా సైనిక ఘర్షణ వల్ల గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు 8 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మరొక భారతీయుడి ఆచూకీ గల్లంతైంది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్, శ్రీలంకలకూ భారత్ ఇంధన వనరులను సప్లై చేస్తోంది" అని రణధీర్ జైస్వాల్ చెప్పారు.

**దేశంలో ఇంధన కొరత లేదు- స్వయం సమృద్ధికి భారత్ చర్యలు : గడ్కరీ**

దేశంలో ఎలాంటి ఇంధన కొరత లేదని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దేశ ప్రజలకు ఇంధన కొరత సమస్య ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. ఇంధన అవసరాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ద్వారా ఈ విభాగంలో స్వయం సమృద్ధి కోసం భారత సర్కారు పకడ్బందీ ఏర్పాట్లు చేసిందన్నారు. దీనివల్లే దేశంలో ఎక్కడా ఇంధన కొరత అనేది లేదని గడ్కరీ చెప్పారు. భారత్ వినియోగించే ఇంధన వనరుల్లో 86 శాతాన్ని విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటామని, కానీ ఎలక్ట్రిక్ కార్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కుల వంటివి ఇంధన స్వయం సమృద్ధికి ఊతమిచ్చాయన్నారు. దేశంలో ఈ కొత్తరకం వాహనాల సేల్స్ 40 నుంచి 50 శాతం పెరిగాయని గడ్కరీ పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంపైనా తాము ఫోకస్ పెట్టామని ఆయన తెలిపారు. 100శాతం ఇథనాల్‌పై నడిచే వాహనాలనూ తీసుకొస్తామని గడ్కరీ వెల్లడించారు. స్వయం సమృద్ధ భారత్‌ను సాధించేందుకు మనం ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించాలన్నారు. సోలార్ పవర్‌పైనా భారత్ ఫోకస్ ఉందని ఆయన చెప్పారు. అసోంలోని నుమాలీఘర్‌లో వెదురు గడ్డితో బయో ఇథనాల్‌ను తయారు చేసే ప్లాంటును ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం భారత్ పెట్రోలులో 20 శాతం ఇథనాల్‌ను కలుపుతోందని, ఇథనాల్‌తో నడిచే ట్రక్కులు, కార్లను మార్కెట్‌లోకి తీసుకొస్తామన్నారు.

# అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది

త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బుధవారం మాల్దాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన ఘటన వెనుక బీజేపీ హస్తం ఉందని అన్నారు. సాగర్‌దిఘిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ మేరకు మమత వ్యాఖ్యానించారు. "ప్రస్తుతం రాష్ట్రంలో పాలన నా నియంత్రణలో లేదు. శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీ, ఎస్పీలు, డీఎంలు, ఏడీఎంలు, బీడీఓలు సహా అనేక ఇతర రాష్ట్ర అధికారులను మార్చేశారు. ఎన్నికలను రద్దు చేసి బంగాల్‌ను బలవంతంగా కైవసం చేసుకోవాలని బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. కమలం పార్టీ అనేక విధాలుగా రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికలను రద్దు చేయడమే వారి (బీజేపీ నాయకులనుద్దేశించి) ప్రణాళిక. ఒకవేళ అదే జరిగితే ఓటు వేసే హక్కును ప్రజలు కోల్పోతారు. బీజేపీ బంగాల్‌ను బలవంతంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుంది. హోం మంత్రి అమిత్ షా, బంగాల్ గవర్నర్ సాయంతో ఈసీ నా అధికారాలను లాగేసుకుంది. రాష్ట్రంలో ఒక సూపర్ రాష్ట్రపతి పాలనను విధించింది. " అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

**'విలేకరి ద్వారా ఆ విషయం తెలుసుకున్నా'**

అలాగే, మాల్దా జిల్లాలో ఎస్ఐఆర్ విధుల్లో ఉన్న న్యాయాధికా



రులను నిర్బంధించిన ఘటనపై మమతా బెనర్జీ స్పందించారు. మాల్దా ఘటన గురించి తనకు ముందుగా ఎటువంటి సమాచారం లేదన్నారు. ఒక విలేకరి ద్వారానే న్యాయాధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా తనను సంప్రదించలేదని వెల్లడించారు. "మాల్దాలో బుధవారం జరిగిన ఘటన వెనుక ఎవరున్నారో నాకు తెలియదు. ఆ ఘటన గురించి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా నాకు ఫోన్ చేయలేదు. న్యాయాధికారులను గ్రామస్థులు ముట్టడించారని ఒక విలేకరి ద్వారా నాకు తెలిసింది. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లోని ప్రజల్లో అసంతృప్తి ఉంది. ప్రజలు బీజేపీ పన్నిన కుట్రకు బలైపోయారు. న్యాయాధికారులను రక్షించడంలో ఈసీ విఫలమైంది. జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాను. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ న్యాయమూర్తులను గానీ, న్యాయాధికారులను గానీ ఎవరూ తాకకూడదు. "

**రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల తొలగింపు : మమత**

బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని టీఎంసీ కార్యకర్తలను మమతా బెనర్జీ కోరారు. కండబలంతో గెలుస్తామని కమలం పార్టీ నేతలు అనుకుంటున్నారని ఆరోపించారు. బంగాల్‌పై బీజేపీ ఎంత దాడి చేసినా మళ్లీ బంగాలే (టీఎంసీని ఉద్దేశించి) గెలుస్తుందన్నారు. మతం పేరిట ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న వారిని ప్రజాస్వామ్యబద్ధంగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాలేదని, తన సిట్టింగ్ నియోజకవర్గమైన భవానీపూర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని పేర్కొన్నారు.

**'ఇలాంటి ఈసీని నేనెప్పుడూ చూడలేదు'**

"నా అధికారాలన్నీ లాగేసుకున్నారు. ఇలాంటి ఎన్నికల సంఘాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మాల్దాలో జరిగిన ఘటనను యావత్ బంగాల్‌ను అప్రతిష్టపాలు చేయడానికి వాడుకున్నారు. సీబీఐ, ఎన్ఐఏలను రంగంలోకి దించారు. నోటీసులు జారీ చేశారు. కానీ ఈ పరిస్థితిని ఎవరు సృష్టించారు? ప్రజల్లో ఇంత ఆగ్రహం ఎందుకు పెరిగింది?. ఈ ఘటనలో పాల్గొన్నవారు తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కాదు. ఈ ఘటన వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉంది. నేను హింసను సమర్థించను. శాంతిని కోరుకుంటాను. ఈ గొడవను సృష్టించిన వారు మా పార్టీకి చెందినవారు కాదు. దీని వెనుక ఏ రాజకీయ పార్టీ ఉందో నాకు తెలుసు." అని మమత వ్యాఖ్యానించారు.

## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

అసోం సీఎం హిమంత బిశ్వశర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అసోం సీఎం ల్యాండ్ ఏటీఎంను నడుపుతున్నారని విమర్శించారు. పేదల భూములు లాక్కొని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. అసోంలోని బోకాజన్‌లో జరిగిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు గాయకుడు జుబిన్ గార్గ్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 32వేల ఎకరాలకుపైగా భూములను అసోం సర్కార్ మూడు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఇక్కడ మినీ నరేంద్ర మోదీ అసోం సీఎం ఉన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి. ఆయన (సీఎం) రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ, అమిత్ షా చేతిలో ఉంది. డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని కంట్రోల్ చేస్తారు. ప్రధాని మీ సీఎం(హిమంత)ను కంట్రోల్ చేస్తారు. ప్రధాని మోదీ, అమిత్ షా, హిమంత కలిసి ఇక్కడ ఏటీఎం ఏర్పాటు చేశారు. వారికి అవసరమైనంత భూమి లాక్కుంటారు. ఆ భూములు ఉచితంగా ఇవ్వటం లేదు. ఇది అవినీతి. మీ (ప్రజల) నుంచి భూములు తీసుకొని కార్పొరేట్లకు ఇస్తున్నారు. వారిచ్చే భారీ మొత్తాలను రాజకీయాల్లో ఉపయోగిస్తారు." ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైనా విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నారని అన్నారు. భారత వ్యవసాయం, ఇంధనం, డేటా హక్కులను అమెరికాకు అప్పగించారంటూ మండిపడ్డారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత రైతులు, చిరు వ్యాపారులు, పరిశ్రమలకు నష్టం కలిగిస్తుండగా, అమెరికా రైతులు, పరిశ్రమలకు లాభం చేకూర్చేలా ఉందన్నారు. "అసోం ఎన్నికల ప్రచారానికి వచ్చి రాహుల్ గాంధీ అమెరికా- భారత్ వాణిజ్య ఒప్పందం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మీరు అడగవచ్చు మీపై ఒత్తిడి ఎక్కడి నుంచి వస్తుందో మీరు అర్థం చేసుకోవాలి. నరేంద్ర మోదీ ఒప్పందంపై సంతకం చేసి 4-5 విషయాలను అమెరికాకు అప్పగించారు. భారతదేశ వ్యవసాయ వ్యవస్థలోకి ప్రధాని మోదీ అమెరికాను ఆహ్వానించారు. ఇంతకుముందు ఏ ప్రధాని కూడా ఇలా చేయలేదు. సోయాబీన్స్, పప్పుధాన్యాలు, పండ్లు, పత్తి వంటి పంటలను నరేంద్ర మోదీ అమెరికన్ రైతులకు అందుబాటులోకి తెచ్చారు." "అమెరికాకు వేలాది ఎకరాల పొలాలు, అనేక యాంత్రీకరణలు ఉన్నాయి. భారతీయ రైతులు తక్కువ పొలాలు, యంత్రాలు ఉన్నాయి. నరేంద్ర మోదీ భారతదేశ ఇంధన భద్రతను, మనం కొనుగోలు చేసే చమురును ట్రంప్‌కు అప్పగించారు. ఈ రోజు భారత్? ఇతర దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలనుకుంటే డొనాల్డ్ ట్రంప్, అమెరికా అనుమతి తీసుకోవాలి. భారత డేటాను డొనాల్డ్ ట్రంప్‌నకు అప్పగించారు. ఆ డేటాతో వారు ఏమైనా చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం అమెరికన్ కంపెనీల నుంచి భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని నరేంద్ర మోదీ డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పారు. ఫలితంగా చిన్న వ్యాపారాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నాశనం అవుతాయి. నరేంద్ర మోదీ అమెరికాకు చాలా ఇచ్చారు.

## న్యాయాధికారులనే నిర్బంధిస్తారా?

ఎస్ఐఆర్ విధుల్లో భాగంగా బంగాల్?లోని మాల్దా జిల్లాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి అని ధర్మాసనం అభివర్ణించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలీతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. బంగాల్‌లో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఈ ఘటనపై తగిన వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ చేశారు. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బంధించాయని, ఈ అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని సీజేఐ తెలిపారు. ఇది న్యాయాధికారులను భయపెట్టడమే కాకుండా కోర్టు అధికారాన్ని నేరుగా సవాలు చేయడమేనని ధర్మాసనం పేర్కొంది. న్యాయాధికారులపై మానసిక దాడులకు పాల్పడేందుకు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు ఎస్?ఐఆర్? ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏ విచారణ కోరేందుకు ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. "జ్యుడీషియల్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బకొట్టి ఎస్?ఐఆర్? ప్రక్రియను ఆపేందుకు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. ఆందోళనకారుల ఘెరావ్ గురించి మధ్యాహ్నమే సమాచారం అందినా, రాష్ట్ర అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సాయం కోసం స్వయంగా కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర హోం సెక్రటరీ, డీజీపీకి ఫోన్ చేయాల్సి వచ్చింది. వారి నుంచి ఆదేశాలు అందినా జిల్లా సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లలేదు. రాత్రి 11 గంటల వరకూ వారికి ఎలాంటి సాయం అందలేదు. ఈ ఘటనలో రాష్ట్ర అధికారుల ప్రవర్తన అత్యంత బాధాకరం. ఇది కోర్టు అధికారాన్ని సవాల్ చేసినట్లే. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి మేం ఎన్నటికీ అనుమతించబోం. బంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారు. తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను నేను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదృష్టకరం."

**అసలేం జరిగిందంటే?**

బంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సర్వే(రా×=) పేరుతో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ మాల్దా జిల్లాలో ఆందోళనకారులు బుధవారం ఆందోళనకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరారు. అందుకు అనుమతి నిరాకరించడంతో నిన్న సాయంత్రం 4 గంటల సమయంలో కార్యాలయం చుట్టూ చేరి అధికారులను నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను సురక్షితంగా కాపాడారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. ఐతే సభలను నిరవధికంగా వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.

## యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు

కేరళలో బీజేపీకి మద్దతు పెరుగుతుందని, తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం ఇందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని స్పష్టమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కేరళలోని బీజేపీ బూత్ కార్యకర్తలతో వర్చువల్?గా సమావేశమై ప్రసంగించారు. "ఈ ఎన్నికల్లో బీజేపీ- ఎన్‌డీఏకు మద్దతు పెరుగుతోంది. తిరువనంతపురం ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. ఇప్పటివరకు ఎలాంటి దుష్పరిపాలన జరిగినా, అధికారాన్ని పంచుకోవచ్చని వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు రెండూ భావించేవి. అయితే, ఆ భావనను తిరువనంతపురం బద్దలుకొట్టింది. దీని ఫలితంగానే యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఇప్పుడు ఒకరిపై ఒకరు కాకుండా బీజేపీపైనే తమ దాడులను కేంద్రీకరిస్తున్నాయి. యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు." అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే సందర్భానికి తగ్గట్టుగా రాణించాల్సి ఉంటుందన్న ప్రధాని మోదీ, కేరళ బ్యాటర్? సంజు శాంసన్‌ను ప్రస్తావించారు. "సంజు శాంసన్ ప్రదర్శనల్లో మనం దీనిని తరచుగా చూస్తుంటాం. ప్రపంచ కప్ సమయంలో, టోర్నమెంట్ కీలకమైన నాకౌట్ దశకు చేరుకున్నప్పుడు అతడి ప్రదర్శన పతాక స్థాయికి చేరింది. ఆరంభం నుంచి ముగింపు వరకు అతడి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయి. ఇవి ఒక నిజమైన క్రీడాకారుడి లక్షణాలు. ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు. అదేవిధంగా ఓటింగ్ రోజున, ప్రతి ఇంటినీ చేరుకోవడానికి మనం చేసే ప్రయత్నాలు మరింత బలంగా ఉండాలి. ఈ సమయంలోనే మీ అంకితభావం అత్యంత ముఖ్యం. విజయాన్ని సాధించడానికి మీరు అదనపు గంటలు పనిచేయాల్సి రావచ్చు." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## డీఎంకే, బీజేపీలు ఒకటే

కరూర్ తొక్కిసలాట ఘటన, జన నాయగన్ సినిమా విడుదల విషయంలో రాజకీయ కుట్రలు ఉన్నాయని సినీ నటుడు, టీవీకే అధినేత విజయ్ ఆరోపించారు. బాధితులతో పాటు తనకు న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఎల్పీజీ కొరతను అధిగమించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విజయ్ విమర్శించారు. డీఎంకే, బీజేపీలు ఒకటేనని, ఈ రెండు పార్టీలను తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టీవీకేకు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్న విజయ్, తాము అధికారంలోకి వస్తే అనేక రంగాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

"కరూర్ ఘటన ఒక ఉమ్మడి కుట్ర అని చాలామంది చెబుతున్నారు. మీకు న్యాయం జరగాలని నేను ఎలా అయితే కోరుతున్నానో, నాకు కూడా న్యాయం కావాలని కోరుతున్నా. తన కుటుంబానికి ఏదైనా సమస్య వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే దిల్లీ విమానం ఎక్కేస్తారు. ఎల్పీజీ సిలిండర్ల సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఆయన దేశ రాజధానికి వెళ్లరా? ముందుజాగ్రత్త లేకపోవడం వల్లే గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. టీ దుకాణాలు, హోటళ్లు కూడా మూతపడ్డాయి. దీనివల్ల చాలా మందికి కష్టాలు, నష్టాలు కలిగాయి. వారు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ సంక్షోభం ఇంత తీవ్రమయ్యేది కాదు. దీనికి ఇరు పక్షాలూ బాధ్యులే."

**డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు**

ఈ క్రమంలోనే అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు టీవీకే అధినేత విజయ్?. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ, అనేక తప్పుడు హామీలు ఇచ్చిందని విమర్శించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.100 సబ్సిడీ, చెరకు రైతులకు రూ.4,000 కనీస మద్దతు ధర, ప్రజలకు ఒక కిలో అదనపు చక్కెర, మినపపప్పు అందించడం వంటి అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, తాజాగా ఇప్పుడు డీఎంకే తన తదుపరి తప్పుడు హామీలతో సిద్ధమవుతోందని అన్నారు. తాను తప్పుడు హామీలు ఇవ్వనని, ప్రజలను మోసం చేయనని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తానని విజయ్? చెప్పారు. డీఎంకే, బీజేపీ రెండూ ఒకే తాటిపై ఉన్నందున వాటిని నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పార్టీలను తిరస్కరించి, టీవీకేకు అవకాశం ఇవ్వాలని కోరారు. తిరుచిరాపల్లిలో ఉద్యోగాల కోసం నగదు కుంభకోణంలో ఒక డీఎంకే మంత్రి ప్రమేయం ఉందని ఆరోపించారు. ఒక్క మున్సిపల్ పరిపాలన శాఖలోనే ఈ మొత్తం ఏకంగా రూ. 1,000 కోట్లకు చేరిందని విమర్శించారు. ఇతర శాఖల నుంచి వచ్చిన మొత్తం ఎంత ఉంటుందో ఊహించండని అన్నారు. అంతకుముందు తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు టీవీకే అధినేత విజయ్. అరియమంగళం జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి విజయ్, తన నామ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పార్టీ నేతలు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు చోట్ల విజయ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే చెన్నైలోని పెరంబూర్ నియోజకవర్గం నుంచి విజయ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు విజయ్ భారీ రోడ్ షో నిర్వహించారు. నటుడిగా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్న విజయ్, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని స్థాపించారు. తాజాగా తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

## రక్షణ ఎగుమతుల్లో భారత్ రికార్డు

రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకునే దేశంగా ఉన్న భారత్, ఇప్పుడు ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఎదుగుతోంది. దీంతో రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఎగుమతులు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.38,424 కోట్ల మార్కును దాటినట్లు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25) తో పోలిస్తే, ఈ ఏడాది రక్షణ ఎగుమతుల్లో 62.66% వృద్ధి నమోదైనట్లు ఆయన తన పోస్టులో వెల్లడించారు. గత ఏడాది ఎగుమతులు సుమారు రూ.24,000 కోట్లుగా ఉండగా, 2025-26లో అదనంగా రూ.14,802 కోట్ల విలువైన ఎగుమతులు పెరిగినట్లు ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'మేక్ ఇన్ ఇండియా' , 'ఆత్మనిర్భర్ భారత్' నినాదాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు. ఈ మైలురాయిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ కీలక పాత్ర పోషించాయని రక్షణ మంత్రి చెప్పారు.

**ప్రభుత్వ రంగ సంస్థలు వాటానే ఎక్కువ**

మొత్తం ఎగుమతుల్లో డిఫెన్స్ పీఎస్‌యుల వాటా 54.84శాతం కావడం గమనార్హం. ప్రభుత్వ రంగ సంస్థలు తమ సాంకేతికతను ఆధునీకరించుకోవడంలో సాధించిన పురోగతికి ఇది నిదర్శనమన్నారు. రక్షణ ఎగుమతుల్లో ప్రైవేటు రంగం 45.16శాతం. స్టార్టప్‌లు, భారీ పరిశ్రమలు రక్షణ తయారీ రంగంలోకి రావడం వల్ల పోటీతత్వం పెరిగి, నాణ్యమైన ఉత్పత్తుల సరఫరా జరుగుతోంది. రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రైవేటు రంగం వాటా 25శాతం కాగా, రాబోయే కాలంలో ఇది 50శాతానికి పెరుగుతుదంని ప్రభుత్వం భావిస్తోంది. భారత నౌకాదళం సాధించిన పురోగతిని రాజ్ నాథ్ సింగ్ ప్రత్యేకంగా తన ట్వీట్?లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం భారత నౌకాదళం కోసం ఆర్డర్ చేసిన ప్రతి యుద్ధనౌక, సబ్‌మెరైన్ భారతీయ షిప్‌యార్డుల్లోనే తయారవుతున్నాయని చెప్పారు. భారత నౌకాదళం ఇప్పుడు కేవలం కొనుగోలు చేసే పరిస్థితిలో లేదని, స్వయంగా నిర్మించుకునే స్థాయికి ఎదిగినట్లు చెప్పారు.

# విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు చేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్నా ఆ గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. "కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల విధాన పక్షవాతం, కపటత్వం ఎలా ఉందంటే అప్పటి ముఖ్యమంత్రి మూడు రాజధానుల కోసం చేసిన డిమాండ్‌ను వీరు సమర్థించారు. అది ఎక్కడైనా విన్నారా? దీనివల్ల 12 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయింది. జాతీయ సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అవి పూర్తిగా ఏర్పడ్డాయా? దుగరాజపట్నంలో ప్రధాన ఓడరేవు నిర్మిస్తామని వాగ్దానం చేశారు. కానీ అది నెరవేరలేదు. కడపలో ఉక్కు కర్మాగారం అదృశ్యమైంది. రైల్వే జోన్ హామీ దశాబ్దం తర్వాత ఇప్పుడు కుంటుకుంటూ వస్తోంది. 1.42 లక్షల కోట్ల రూపాయల ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ జరగలేదు. విద్యుత్ బకాయిల వివాదం పరిష్కారానికి ఒక తటస్థ విభాగం అవసరం. ఇంతవరకు ఏమీ చేయలేదు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు తక్కువ నీరు అందుతోంది. మేము ఆంధ్రకు నీరు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం లేదు. షెడ్యూల్ 8లోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల ఏర్పాటు తెలంగాణకు పూర్తి చేయలేదు. తెలంగాణలోని రామగుండం ప్లాంట?.. తెలంగాణ ప్రభుత్వం, ఎన్టీపీసీ మధ్య స్పష్టమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం లేకపోవడం వల్ల



నిలిచిపోయింది. తెలంగాణకు వాగ్దానం చేసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు" - రేణుకా చౌదరి, కాంగ్రెస్ ఎంపీ

**హామీలు అమలు చేయాలని డిమాండ్**

కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం**

రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు.

సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారని ప్రశ్నించారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారని, దస్త్రాలు పట్టుకుని సోనియాగాంధీ ఇంటికి కేసీఆర్ వెళ్లారని పేర్కొన్నారు.

# మత్తును చిత్తు చేయడానికి ఈగల్ ఫోర్స్ వినూత్న ప్రయోగం

-మొదటిపేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈగల్ ఫోర్స్) టీం మాత్రం కొంత భిన్నంగా ఆలోచన చేసింది. యువత మత్తు బారిన పడితే ప్రాథమిక దశలోనే పసిగట్టి ముందు జాగ్రత్త తీసుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మత్తుపదార్థాల ముఠాల ఆట కట్టించడంపై ఎక్కువగా దృష్టి సారించింది. ఇందుకోసం దేశంలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో కూడిన మూడు ప్రత్యేకమైన టూల్స్‌ను ఈగల్ ఫోర్స్ తీసుకొచ్చింది. ఇంగ్లీష్‌లతో పాటు తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లోనూ ఇవి పనిచేస్తాయి. డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ప్రారంభించిన ఈగల్ ఫోర్స్ అధికారిక వెబ్‌సైట్‌లో ఈ టూల్స్ అందుబాటులోకి వచ్చాయి.

**సందేహాల నివృత్తికి సహాయ్ ఏఐ**

ఇదోక చాట్‌బాట్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ టూల్ మాదకద్రవ్యాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తుంది. ఉదాహరణకు మాదకద్రవ్యాల్ని వినియోగించే వారిని గుర్తించడమెలా? అని ఇందులో ప్రశ్నలు వేస్తే క్షణాల్లో సమాధానం ఇస్తుంది. తరచుగా మూడ్‌స్వింగ్స్ అవుతుండటం, పెదాలు పొడిబారడం, కళ్లు ఎరుపెక్కడం, అసాధారణ వాసనలు కలిగి ఉండటం లాంటి లక్షణాలు కనిపిస్తే అనుమానించాలని సూచనలు చేస్తుంది.

**అనర్థాలను పూర్తిగా వివరించే షీల్డ్ ఏఐ**

ఒకవేళ ఎవరైనా యువత అప్పటికే మత్తుబారిన పడితే ఆ వ్యసనం నుంచి బయట పడటానికి ఉపయోగపడే టూల్ ఇది. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పూర్తి సమాచారం చెబుతుంది. ఈ టూల్‌లో ఎవరు సమాచారం అడిగినా 100శాతం గోప్యత ఉంటుంది.

**ప్రమాదపు అంచుల్ని కనిపెట్టే మిత్ర-టీజీ**

మాదకద్రవ్యాల వ్యసనం బారి నుంచి 13- 19 ఏళ్ల టీనేజర్లను కాపాడాలని ప్రధాన ఉద్దేశంతో దీన్ని రూపొందించారు. యుక్త వయసులో తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యలనూ అర్థం చేసుకునేలా ఈ చాట్?బాట్?ను రూపొందించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిని విశ్లేషించేందుకు అవసరమైన సమాచారాన్ని ఇందులో తెలుసుకోవచ్చు.

**టీచర్ల కోసం 7 అంశాలు**

టీనేజర్లు మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నారా? ఈ మహమ్మారి నుంచి ఏదైనా ప్రమాదం పొంచి ఉందా? అని తల్లిదండ్రులే కనిపెట్టేందుకు 39 అంశాలతో కూడిన ప్రశ్నావళిని ఈ యాప్‌లో అందుబాటులో ఉంది. ఇందులో సాధారణ విషయాలనే పొందుపరిచారు. ఒక్కో అంశానికి 0 నుంచి 3 పాయింట్లను కేటాయించారు. అలాగే ఉపాధ్యాయుల కోసం 7 రకాల అంశాలను పొందుపరిచారు. వీటికి -3 నుంచి 3 పాయింట్లను ఇచ్చారు. ఎవరైనా టీనేజర్‌కు సంబంధించి మొత్తం పాయింట్లు 16 దాటితే వారు కచ్చితంగా ప్రమాదం అంచుల్లో ఉన్నట్లుగా అనుమానించాలి.

**మత్తుకు అలవాటు పడితే చికిత్స చేయించాలి**

మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడినట్లు గుర్తించి తదుపరి మెడికల్ పరంగా ట్రీట్‌మెంట్ చేయించడంపై దృష్టి సారించాలి. మా పిల్లాడిలో ఈ మధ్య మానసిక ఆందోళన పెరిగింది. ఎక్కువ సేపు మగతగా ఉంటున్నాడు. ఎవరితో కలవకుండా మాట్లాడకుండా ఒంటరిగా ఉండేందుకు ప్రాధాన్యమిస్తున్నాడు. తరచూ భోజనం మానేస్తున్నాడు. అతడి మాటల్లో కొత్తగా తడబాటు కనిపిస్తోంది లాంటి ఈ ప్రశ్నావళిలో పొందుపరిచారు. ఈగల్ ఫోర్స్ ఈసారి డ్రగ్స్ కేసులను పట్టుకోవడంలో దూసుకువెళ్తోంది. నిందితులను అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. మాదకద్రవ్యాలను నియంత్రించాడానికి ప్రత్యేకంగా ఈగల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# మూడు కార్పొరేషన్ల పాలన ప్రారంభం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర పరిధిలో వికేంద్రీకృత నగర పాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిని మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఫిబ్రవరి 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మార్చి 31 వరకు ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చులు, బిల్లుల చెల్లింపు వంటి అంశాలను జీహెచ్ఎంసీ ద్వారానే నిర్వహించారు. అయితే 2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం నేటి ప్రారంభం కావడంతో ఎవరికివారే పరిపాలన ప్రారంభించనున్నారు. ఆదాయం, ఖర్చులను సైతం ఎక్కడికక్కడే నిర్వహించను న్నారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని 2,053 చదరపు కిలోమీటర్ల పరిధిని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)లను ఏర్పాటు చేసింది. మూడు కార్పొరేషన్ల విభజనలో భాగంగా 689 చదరపు కిలోమీటర్లతో 150 వార్డులతో కూడిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని ఏర్పాటు చేశారు. 70 లక్షల జనాభా ఉందని అధికారులు చెబుతున్నారు. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, రాజేంద్రనగర్, గోల్కొండ, శంషాబాద్ జోన్లు ఉన్నాయి. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలోని 16 సర్కిళ్లు, 76 వార్డులతో కూడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)గా ఏర్పాటు చేశారు. ఈ కార్పొరేషన్ 613 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. 31.11 లక్షల జనాభా ఉంది. మల్కాజ్‌గిరి,



ఉప్పల్, ఎల్బీనగర్ జోన్లలోని 14 సర్కిళ్లు, 74 వార్డులతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా ఏర్పాటు చేశారు. 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 32.52 లక్షల జనాభా ఉందని అధికారులు గుర్తించారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో సుమారు 25 లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్‌మెంట్లు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వీటిలో సుమారు 20 లక్షల మంది మాత్రమే రెగ్యులర్‌గా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 31 మార్చి రాత్రి 9 గంటల వరకు రూ.2,501 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు అధికారులు తెలిపారు. మరో రూ.50 కోట్లు వచ్చే అవకాశముందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం రూ.2,550 కోట్లకు పైగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూలయ్యే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేసుకుంటున్నారు. బుధవారం నుంచి వసూలయ్యే ఎర్లీబర్డ్ స్కీమ్ ట్యాక్స్ వేర్వేరుగా వసూలు చేయనున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ సంబంధించి 2026-27 సంవత్సరానికి ముందస్తుగా చెల్లించి ఎర్లీబర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, సీఎంసీ కమిషనర్ సృజన, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026?27)కి సంబంధించిన మొత్తం ప్రాపర్టీ టాక్స్‌ను ముందుగానే చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభించనుందన్నారు. గత సంవత్సరాల బకాయిలపై ఈ రాయితీ వర్తించదన్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా రూ.548 కోట్లు వసూలయ్యాయి.

## మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణకు అడ్డంకులు లేవు!



-మొదటిపేజీ తరువాయి

ట్రైబ్యునల్ అభిప్రాయపడింది. గాంధీ సరోవర్, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు సంబంధించి అన్ని రకాల అనుమతులు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రభుత్వ న్యాయవాది ఎన్?జీటీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు సమగ్ర నివేదిక పూర్తి అవుతోందని, గాంధీ సరోవర్‌కు సంబంధించి తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని అన్నారు. అటు తర్వాత పర్యావరణానికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా అన్న అంశాన్ని కూడా విశ్లేషిస్తామని ఎన్?జీటీకి హామీ ఇచ్చారు. దీంతో ఈ దశలో పటోళ్ల కార్తీక్ రెడ్డి పిటిషన్‌ను విచారించలేమని ఎన్‌జీటీ స్పష్టం చేసింది.

**మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం**

మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వరాలయానికి భూమి పూజ కూడా చేసింది. గాంధీ సరోవర్‌కు సంబంధించి నేషల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కొంత ఊరట లభించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం ఉంది. మూసీ నదిలో మురుగునీరు కలవకుండా ఎస్?టీపీల నిర్మాణం, నది పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు వంటి పనులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తాం**

మూసీ నది అభివృద్ధిలో భాగంగా ఎవరినీ నిరాశ్రయులను చేయమని గతంలో సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరిధిలో ఉన్న బాధితులందరికీ పునరావాసం కల్పిస్తామని తెలిపారు. మెరుగైన జీవన విధానానికి కావాల్సిన ప్రమాణాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తామని శాసనమండలిలో ప్రకటించారు. రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు ప్రజల హక్కు

-మొదటిపేజీ తరువాయి

కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ఆయన మంత్రులు తెలంగాణకు వస్తే తాము గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రత్యక్షంగా చూపుతామని సీఎం తెలిపారు. కేరళం శాసనసభ ఎన్నికలకు సంబంధించి యూడీఎఫ్ మేనిఫెస్టోను కొచ్చిలో గురువారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేరళంలో పినరాయి విజయన్ హయాం ముగిసిందని, ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలవుతుందన్నారు. మోదీ బ్రదర్స్..పినరాయి కేసీఆర్‌ల మధ్య పోలికలుముఖ్యమంత్రి పినరాయి విజయన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని, కేరళంనూ మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారని మోదీ.. విజయన్‌ను ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. దేవుడి స్వంత రాష్ట్రంలో దేవుడి ఆస్తికీ రక్షణ లేదంటూ పరోక్షంగా శబరిమల బంగారం ఉదంతాన్ని సీఎం లేవనెత్తారు. కేరళంలో గత పదేళ్లుగా పినరాయి విజయన్ ప్రభుత్వం కొనసాగుతోందని, అలాగే 2014 నుంచి సుమారు పదేళ్ల పాటు కేసీఆర్ తెలంగాణను పాలించారన్నారు. పినరాయి కుటుంబ పాలన, అవినీతి, అసమర్థ పాలన విషయంలో పినరాయి విజయన్, కేసీఆర్‌ల మధ్య అనేక పోలికలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023లో తెలంగాణలో మాదిరి మార్పే ఈసారి కేరళంలో చోటుచేసుకుంటుందని సీఎం అన్నారు. పినరాయి విజయ్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపుతారని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. పో మోనే విజయా,వ్యాఖ్యపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... విజయన్ తమకు రాజకీయ ప్రత్యర్థి అని, మోదీలా మాట్లాడటం తనకు సాధ్యం కాదని, విమర్శించకుండా ఉండటం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. అవినీతి నియంత్రణ, ఆదాయానికి గండిపెట్టే అంశాలను నియంత్రించడం, కేంద్ర పథకాల గరిష్ట వినియోగం, రాష్ట్రానికి రావలసిన నిధుల సాధన.. తమ ప్రాధాన్య అంశాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కరుణ కాదని.. అది ప్రజల హక్కు అనే విషయం ప్రజలకు తెలియజేస్తామని సీఎం తెలిపారు. యూడీఎఫ్ కార్మికుల కూటమి అని, కూటమిలో నిజాయితీగల నాయకులు ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. తొలి క్యాబినెట్ నుంచే హామీల అమలు..కేరళంలో యూడీఎఫ్ గ్యారంటీలు అమలు సాధ్యమా అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని..దానికి సమాధానం తెలంగాణ రాష్ట్రమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి క్యాబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు చెందిన రూ.21 వేల కోట్ల రుణాలను తాము మాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సాగు చేసుకునే రైతులకు ఎకరాకు రూ.12 వేలు చొప్పున ఏడాదికి రూ.18 వేల కోట్లు రైతు భరోసా కింద అందజేస్తున్నామని సీఎం తెలిపారు. 67,173 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, వివిధ శాఖల్లో నియామకాలు పూర్తి చేయడంతో పాటు ప్రజల సమక్షంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని సీఎం వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, 10 వేల బస్సులు, 50 వేల సిబ్బందితో ఉన్న ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామని సీఎం తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నెలకు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు ఆదా అవుతోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మహిళలను బస్సుల యజమానులుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ -2047 ప్రకారం తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపనున్నామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వృద్ధిరేటు 10.8 శాతంగా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమని తాము నిరూపించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కేపీసీసీ ప్రెసిడెంట్ సన్నీ జోసెఫ్, కేరళ సీఎల్పీ నేత వి.డి.సతీషన్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీప్ దాస్ మున్షీ, యూడీఎఫ్ కన్వీనర్ ఆదూర్ ప్రకాష్, ఐయూఎంఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.కె.కున్హాలికుట్టి తదితరులు పాల్గొన్నారు.కేరళం లో ఇందిరా ఐదు గ్యారంటీలు:కేరళం శాసనసభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలోని ఇందిరా ఐదు గ్యారంటీలు: కేరళ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కేఎస్‌ఆర్టీసీ, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.కాలేజీ చదువుతున్న బాలికలకు నెలకు రూ.1,000 ఆర్థిక సహాయం.సంక్షేమ పింఛన్లు నెలకు రూ.3 వేలకు పెంపు. మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాండీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా.యువతకు స్వయం ఉపాధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు.ఐదు గ్యారంటీలతో పాటు సముద్ర, విమానయాన రంగాలకు సంబంధించి ఐదు డ్రీమ్ ప్రాజెక్టులు, వయనాడ్‌లో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు వాగ్దానాలు ఉన్నాయి.

## సంపాదకీయం

# ఓబీసీ మహిళలకు.. ప్రత్యేక కోటా ఇవ్వాల్సిందే!

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని 33 శాతానికి పెంచే నారీశక్తి వందన్ అధినియం ప్రజాస్వామ్యానికి ఒక శుభపరిణామం. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. అయితే శాసనపరమైన ప్రక్రియలు ఏళ్ల తరబడి సాగితే, మహిళలు ఈ అవకాశాల కోసం ఇంకా ఎక్కువకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఓబీసీ మహిళల ప్రాతినిధ్యం గురించి కూడా నేతలు స్పష్టత ఇవ్వాలి. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు.. 33 శాతం రిజర్వేషన్ ఒక పెద్ద నిర్ణయం అయినప్పటికీ, ఆ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ప్రతిఫలించాలంటే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి. అందుకు తగ్గ ప్రకటన ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ-పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది మహిళా ఎంపీలు ఉన్నారు.. లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 534లో ఇది కేవలం 13.8 శాతం మాత్రమే.. జనాభాలో సగభాగం ఉన్న స్త్రీలు దేశాన్ని శాసించే లోక్‌సభలో ఇంత తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. 33 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తే, ఇప్పుడున్న సీట్ల పరంగా లోక్‌సభలో మహిళల సంఖ్య ఒకేసారి 180కి పెరుగుతుంది. ఓబీసీ వర్గాలు ఇప్పటికే అనేక అడ్డంకులను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా బలమైన వర్గాలకు చెందిన మహిళలు ఎన్నికల్లో సులభంగా పోటీ చేసే స్థితిలో ఉన్నారు.. వారికి అవసరమైన వనరులు, మద్దతు, వ్యవస్థాపక బలం అందుబాటులో ఉంటాయి. కానీ ఓబీసీ మహిళలు మాత్రం ఆర్థిక వనరుల కొరత, సామాజిక అడ్డంకులు, రాజకీయ పరిచయాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు రావాల్సి వస్తోంది. రిజర్వేషన్ ఉన్నప్పటికీ, పోటీ చేయడానికి అవసరమైన వనరులు లేకపోతే ఆ రిజర్వేషన్ ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తుంది అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు. సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం. టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు; సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం – టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. మహిళా ప్రజాప్రతినిధుల్లో కోటీశ్వరులే అధికంగా ఉన్నారని ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 464 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తుల విలువ రూ.17.30 కోట్లు కాగా, మొత్తం ఆస్తుల విలువ రూ.8,234 కోట్లు అని తెలిపింది. అత్యధిక ఆస్తులు కలిగిన మహిళా ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేత వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు. ఆమె ఆస్తుల విలువ రూ.291 కోట్లుగా ఏడీఆర్ తెలిపింది. ఇంతటి పోటీని తట్టుకుని పేద బీసీలు నిలబడగలరా ఆర్థికంగా బీసీలు ఏ స్థాయిలో ఉన్నారో అందరికీ తెలిసిందే.. ఇప్పుడిప్పుడే కష్టాలను దాటి ముందుకు వస్తున్నారు. అందుకే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇస్తేనే న్యాయం, ధర్మం.

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ



ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీయులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాపా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి– తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహరాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకు న్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోంద్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్ఠించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా



ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హోర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 ? జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాధికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా– రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947–48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం. మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లోంగిపోక పోతే నిర్దాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్పతనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత – ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయసులో మృతి చెందారు.

# బంగాళాదుంప తొక్కల అద్భుత ప్రయోజనాలు..



మనం వంట చేసేటప్పుడు బంగాళాదుంపల పైన ఉండే తొక్కను తీసి పారేస్తుంటాం. కానీ, అసలైన ఆరోగ్యం ఆ తొక్కలోనే ఉందని తెలిస్తే ఆశ్చర్యంతో నోరెళ్ల బెడతారు. బంగాళాదుంప తొక్కల్లో ఉండే పోషక విలువలు మనల్ని అనేక అనారోగ్య సమస్యల నుండి కాపాడతాయి. బంగాళాదుంప తొక్కలు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ సి, బి–కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం, పొటాషియంలకు నిలయాలు. గుండెకు రక్షణ: బంగాళాదుంప తొక్కలు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ సి, బి–కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం, పొటాషియంలకు నిలయాలు. బంగాళాదుంప తొక్కల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తద్వారా హార్ట్ ఎటాక్ వంటి గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. ఎముకలను బలోపేతం చేయడానికి కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిలో కాల్షియం, ఎముక సాంద్రతను పెంచే అనేక ఖనిజాలు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడానికి, తొక్కలను తినడం లేదా తగిన విధంగా ఉపయోగించడం ఒక సహజ నివారణగా పనిచేస్తుంది. బరువు తగ్గడం: మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, బంగాళాదుంప తొక్కలు సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి బరువు సులభంగా తగ్గుతారు. బంగాళాదుంప తొక్కలలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంచడంలో సహాయపడుతుంది. తద్వారా ఆకలి బాధలను నివారించి, అధిక కేలరీల తీసుకోవడాన్ని అరికడుతుంది. ఇది మీ బరువును సులభంగా అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది. చర్మ సౌందర్యం: బంగాళాదుంప తొక్కలు చర్మ సమస్యలకు ఒక అద్భుతమైన సహజ నివారణ. వాటిని ముఖానికి రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, ఇతర చర్మపు మచ్చల నుండి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ట్యాన్ లేదా నల్లని మచ్చలు ఉన్నచోట బంగాళాదుంప తొక్కలతో రుద్దడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. తొక్కలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు చర్మాన్ని లోతుగా శుభ్రపరిచి, సహజమైన మెరుపును అందిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. తెల్ల జుట్టుకు చెక్: బంగాళాదుంప తొక్కలు జుట్టుకు ఒక వరం. వాటి రసాన్ని క్రమం తప్పకుండా తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలపడతాయి. ఇది జుట్టుకు సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా, మీ జుట్టు చిన్న వయసులోనే నెరసిపోతుంటే, తొక్కలను మరిగించి మరిగించిన నీటితో తలస్నానం చేయడం వల్ల అది క్రమంగా సహజంగా నల్లబడుతుంది. బంగాళాదుంప తొక్కలను నీటిలో మరిగించి, ఆ నీటితో జుట్టును కడగడం వల్ల జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దృఢపరుస్తుంది. క్యాన్సర్ నిరోధక గుణాలు: బంగాళాదుంప తొక్కలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కూడా నమ్ముతారు. వాటిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసే ఫైటోకెమికల్స్, క్లోరోజెనిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

# భారీ పొట్టకు అద్భుతమైన మంత్రం



వాము అనేది మన వంటగదులలో సులభంగా దొరికే ఒక అద్భుతమైన సుగంధ ద్రవ్యం.. వాము నీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా, దీనిని మూడు రోజులు క్రమం తప్పకుండా పరగడుపున తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. జీర్ణక్రియ మెరుగుపడుతుంది, అజీర్ణం, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. కీళ్ల నొప్పులు, జలుబు, తలనొప్పి వంటివి నివారించడంలో వాము అద్భుతంగా పనిచేస్తుంది. వాము, ప్రతి ఇంటి వంటగదిలో తప్పనిసరిగా ఉండే ఒక సుగంధ ద్రవ్యం. ఇది కేవలం వంటకాలకు రుచిని, సువాసనను అందించడమే కాకుండా, అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఆయుర్వేదం ప్రకారం, వేల సంవత్సరాల క్రితమే అష్టాంగ హృదయంలో ఆయుర్వేద మహర్షి వాగ్భటాచార్య వామును "వాత పిత్త నాశకారిణి" గా పేర్కొన్నారు. దీని అర్థం వాము శరీరంలోని గ్యాస్ (వాతం), ఎసిడిటీ (పిత్తం) సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. వాములో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, థైమోల్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖ్యంగా కడుపు సమస్యలను నివారించడంతోపాటు.. ఎన్నో సమస్యలకు అద్భుతంగా నివారణగా పనిచేస్తాయి. జీర్ణక్రియ మెరుగుదల: వాము నీటిని రోజూ పరగడుపున తాగడం వల్ల గుండెల్లో మంట, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తగ్గిపోతాయి. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడి, ఆహారం వేగంగా జీర్ణం అవుతుంది. ఇది మెటబాలిజంను పెంచి, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

**బరువు తగ్గడం:** వాము నీరు బరువు తగ్గడానికి అద్భుతంగా సహాయపడుతుంది. రాత్రిపూట ఒక చెంచా వామును ఒక గ్లాసు నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఆ నీటిని గోరువెచ్చగా చేసి తాగాలి. నానిన వామును నమిలి మింగడం వల్ల శరీరంలో అనవసర కొవ్వు కరిగి, స్థూలకాయం నుండి నాజుకైన శరీర సౌందర్యాన్ని పొందవచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే నెలలో 5 నుండి 10 కిలోలు తగ్గవచ్చని, దీర్ఘకాలంలో అధిక బరువును నియంత్రించవచ్చని చెబుతారు. నొప్పుల నివారణ: కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, శరీరంలోని ఇతర నొప్పుల నివారణకు వాము చాలా బాగా పనిచేస్తుంది. వాము నూనెను కీళ్లపై మర్దన చేయడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. బహిష్టు నొప్పుల సమయంలో వేయించిన వామును పాలతో కలిపి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. జలుబు ? తలనొప్పి: వాము పొడిని ఒక గుడ్డలో కట్టి వాసన చూడటం వల్ల జలుబు, మైగ్రేన్ తలనొప్పి నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. వాము, ధనియాలు, జీలకర్ర కషాయం జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దంత ఆరోగ్యానికి: వామును త్రిఫలాలు (కరక్కాయ, ఉసిరికాయ, తానికాయ)తో కలిపి ముద్దగా నూరి దంతాల మూలాల్లో పెట్టుకుంటే అన్ని రకాల దంత వ్యాధులు తగ్గుతాయి. వామును బుగ్గన పెట్టుకుని నమిలితే గొంతు నొప్పి, గరగర తగ్గుతాయి. కిడ్నీ రాళ్లు: వామును వివిధ రూపాల్లో సేవిస్తే మూత్రపిండాల్లో, మూత్రాశయంలో ఏర్పడే రాళ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఆస్తమా: ఆస్తమాతో బాధపడేవారు వామును బెల్లంతో కలిపి తీసుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. గుండె ఆరోగ్యం: గుండె వ్యాధులు రాకుండా నివారించడంలో వాము కీలక పాత్ర పోషిస్తుంది. గర్భధారణ సమయంలో: గర్భవతులు వామును క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుభ్రపరచి, శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

# మిరప ఆకులతోనూ బంపర్ బెనిఫిట్స్!



మనం వంటల్లో ఘాటు కోసం మిర్చిని వాడుతుంటాం. కానీ, ఆ చెట్టు ఆకుల్లో ఉండే గొప్పతనం గురించి చాలా మందికి తెలియదు. మిర్చి ఆకులు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ ఎ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లకు నిలయాలు. ఆయుర్వేదం ప్రకారం మిర్చి ఆకులు అనేక రోగాలను నయం చేసే శక్తిని కలిగి ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మనం సాధారణంగా పక్కన పెట్టే మిర్చి ఆకుల వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. మిర్చి కాయల కంటే వాటి ఆకుల్లో ఉండే పోషక విలువలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ నియంత్రణ: మధుమేహంఉన్నవారికి ఇది ఒక మంచి ఔషధం, ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మిర్చి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా చూస్తాయి. బరువు తగ్గడం: మిర్చి ఆకుల్లో థర్మోజెనిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మెటబాలిజంను వేగవంతం చేస్తాయి. దీనివల్ల శరీరంలోని క్యాలరీలు త్వరగా ఖర్చయి, బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఫలితాలను ఇస్తాయి. రోగనిరోధక శక్తి: ఇందులో ఉండే విటమిన్ సి శరీరానికి కావాల్సిన రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నుండి మనల్ని కాపాడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. గుండె ఆరోగ్యానికి: గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి, రక్తపోటును నియంత్రించడానికి మిర్చి ఆకులు ఉపయోగపడతాయి. చర్మంపై వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి, గాయాలను త్వరగా మాన్పడానికి కూడా వీటిని వాడవచ్చు. వీటిని కూరల్లో, సూప్‌లలో లేదా చట్నీల రూపంలో తీసుకోవడం వల్ల పూర్తి పోషకాలు లభిస్తాయి. కంటి చూపు: విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యలను నివారించడంలో ఇది సహాయపడుతుంది.

# కాళ్లలో మంటలు, తిమ్మిర్లతో ఇబ్బందిపడుతున్నారా?



కాళ్లలో మంటలు, తిమ్మిర్లు, దులతో గుచ్చినట్లు అనిపించే సమస్యలకు ప్రధాన కారణాలు తెలుసుకోవాలి., వాటిని తగ్గించుకునే ఇంటి చిట్కాలను పాటిస్తూ... ఆహారంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒకవేళ సమస్య తీవ్రంగా ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.చాలామంది రాత్రిపూట పడుకునే సమయంలో కాళ్లలో విపరీతమైన మంటలు లేదా ఏదో పాకుతున్నట్లు, సూదులతో గుచ్చుతున్నట్లు అనిపిస్తుందని బాధపడుతుంటారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే నరాల బలహీనతకు దారితీస్తుంది. మస్యలకు ప్రధాన కారణాలు, టిని తగ్గించుకునే ఇంటి చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. పాల ఉత్పత్తులు: పాలు, పెరుగు, మజ్జిగలో విటమిన్ 12 ఎక్కువగా ఉంటుంది.ఆకుకూరలు: పాలకూర వంటి ఆకుకూరల్లో ఫోలేట్, రన్ ఉండటం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. మర్దన: రాత్రి పడుకునే ముందు కొబ్బరి నూనె లేదా ఆవనూనెతో పాదాలను 10–15 నిమిషాలు మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ పెరిగి మంటలు తగ్గుతాయి. గోరువెచ్చని నీటి చికిత్స: ఒక టబ్‌లో గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో కొద్దిగా ఎప్సమ్ సాల్ట్ (లేదా మామూలు ఉప్పు) వేసి పాదాలను 20 నిమిషాలు ఉంచాలి. ఇది నొప్పుల నుండి తక్షణ ఉపశమనం ఇస్తుంది. నీరు ఎక్కువగా తాగడం: శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవడం వల్ల టాక్సిన్స్ బయటకు వెళ్లిపోతాయి. కాళ్ల మంటలు కేవలం అలసట వల్ల వచ్చేవి కావచ్చు లేదా ఏదైనా పెద్ద అనారోగ్యానికి సంకేతం కావచ్చు. ప్రాథమిక చిట్కాలతో తగ్గకపోతే వెంటనే డాక్టరును కలిసి రక్త పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# మైండ్‌లెస్ మంచింగ్ వద్దు.. జెన్ జి స్నాకింగ్ ట్రెండ్!



బోర్ కొడుతున్నప్పుడో, బయటకు వెళ్లినప్పుడో, టేస్టీగా ఉంటుందనో స్నాక్స్ తినాలనుకునేవారు చాలా మంది ఉంటారు. కానీ ఇటీవల యువతలో ఈ ఆలోచన మారుతోంది. జెన్‌జీలు ఇప్పుడు ఆకలి వేసినప్పుడు ఏదో ఒకటి తినడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రతీ స్నాక్ శరీరానికి ఇంధనం ఇవ్వాలని ఆలోచించి ఎంచుకుంటున్నది. జెన్‌జీల ఈటింగ్ ట్రెండ్ మారుతోంది. మైండ్‌లెస్‌మంచింగ్‌కు బదులు మైండ్‌ఫుల్ ఎంపికలపై మొగ్గు చూపుతోంది. మైండ్ లెస్ మంచింగ్ అంటే.. ఏదో ఒకటి నెమ్మదిగా, ఆనందంగా, ఆలోచన లేకుండా తినడమని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు.. టీవీ చూస్తూ, ఫోన్ స్క్రోల్ చేస్తూ, బోర్ కొడుతున్నప్పుడు చిప్స్, బిస్కెట్లు, నట్స్ వంటివి నెమ్మదిగా తినడం. ఇది ఆకలి కోసం కాకుండా, అలవాటు లేదా టైం పాస్ చేస్తారు. ఇదే అనారోగ్యానికి దారితీస్తుంది. కానీ జెన్‌జీలు ఇప్పుడు దీనిని వదులుకుంటున్నారు. మైండ్‌ఫుల్‌నెస్‌కు అంటే.. అర్థవంతమైన, పోషకాలతో కూడిన స్నాక్స్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా హై ప్రోటీన్, లో సుగర్, ప్లాంట్ బేస్డ్ స్నాక్స్ ఇష్టపడే యువతీ యువకులు ఇటీవల పెరుగుతున్నారని నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు రోస్టెడ్ నట్స్, మకానా, ప్రోటీన్ బైట్స్, క్లీన్ లేబుల్ చిప్స్ వంటివి తరచుగా తింటున్నారు. ఇక కల్తీ వషయంలోనూ ఈ జనరేషన్ రాజీపడట్లేదు. ఒకప్పుడు నోటికి రుచిగా అనిపిస్తే కొనేసేది. కానీ ఇటీవల యువతీ యువకులు ప్యాకెట్ మీద ఉన్న లేబుల్ చాలా జాగ్రత్తగా చదువుతున్నారు. ఏదైనా ఆర్టిఫిషియల్ కలర్స్ లేదా అనవసరమైన కెమికల్స్ ఉంటే వెంటనే వదిలేస్తున్నారు. సులువుగా అర్థమయ్యే ఇంగ్రిడియంట్స్ ఉన్న స్నాక్స్‌నే ఇష్టపడుతున్నారు. మిలీనియల్స్‌తో పోలిస్తే జెన్‌జీలు వేగవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. కాలేజీలకో, ఉద్యోగాలకో వెళ్లాల్సిన హడావిడిలో ఉంటారు. కాబట్టి త్వరగా తినగలిగే, పోర్టబుల్ స్నాక్స్ తమకు సరిపోతాయని భావిస్తున్నారు చాలామంది. కొందరైతే సోషల్ మీడియాలో ఫిట్‌నెస్ వీడియోలు చూసి కొత్త కొత్త హెల్తీ స్నాక్ ఆప్షన్లు కనుగొంటున్నారు. ఇలా స్నాకింగ్‌ను గిల్ట్ ఫ్రీ, హెల్తీ అలవాటుగా మార్చడం జెన్ జిలో కొత్త ట్రెండ్‌గా మారుతోంది. ఫైనల్‌గా హెల్తీ స్నాక్స్ ఎంచుకోవడమనేది జెన్ జీలలో వచ్చిన మార్పు. ఇది వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమం**

**ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయం**

**వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి**

**ఏదుల మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్**



**వనపర్తి :** పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల మన్ననలు చూరగొంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఏదుల మండలం ఏదుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాలాపన చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారురాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. గ్రామంలో అమలు చేసిన వివిధ ప్రభుత్వ పథకాలు వాటిని పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. గ్రామంలో రైతు రుణమాఫీ పొందిన లబ్ధిదారులు, జరిగిన రుణమాఫీ మొత్తం, రైతు భరోసా, వరి ధాన్యం సేకరణ చెల్లించిన నగదు, మొత్తం రేషన్ కార్డులు, కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు, ఇంకా మంజూరు చేయాల్సి ఉన్న వివరాలు, స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్ల లబ్ధిదారులు, ఉచిత చీరల పంపిణీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించిన పనిదినాలు, మంజూరు అయిన వేతనం, చేపట్టిన పనులు, అంచనా విలువ తదితర అంశాలను లబ్ధిదారుల పేర్లతో సహా చదివి వినిపించారు గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతల పై గ్రామ సభలో చర్చించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమమని, ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. దాంతో పాటుగా రైతులకు రూ. 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అన్నారు. ఇవే కాకుండా యంగిండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం అందించిందన్నారు. ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు గాను మొత్తం రూ. 2.77 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారుగ్రా మంలో మొత్తం 1351 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 192 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు.పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు గ్రామంలో 489 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్తగా పెన్షన్లను కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.త్వరలోనే ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు కూడా అడుగులు ముందుకు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారుఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుమండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణ పథకాలు దేశానికే రోల్ మోడల్

**– అందరికి అండగా ప్రజా ప్రభుత్వం**

**– త్వరలో ఇందిరమ్మ భీమా పథకం అమలు చేస్తాం**

**– ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**




**వేములవాడ :** ప్రజా ప్రభుత్వం అందరికి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో గ్రామ సభ,వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. చెక్కపల్లి గ్రామం, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో ఆరు గ్యారంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్ళిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల సన్న బియ్యం పంపిణీ చేసి సంవత్సరం అయిన సందర్భంగా అసెంబ్లీ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నం బియ్యంతో భోజనం చేశారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని ప్రకటించారు. ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డు,కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. చెక్కపల్లి – వట్టెంల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని వెల్లడించారు. రూ. 6 కోట్లతో భీమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేశామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ తెలిపారు. రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేసారు. మహాలక్ష్మి కింద ఆర్టీసీ బస్సులో నిన్నటి వరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలు చేసి రూ. 10 వేల కోట్లు ఆదా చేశారని తెలిపారు.

# ప్రజపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామసభ నిర్వహణ

**తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ సర్పంచ్ సోలిపురం అశ్విని అధ్యక్షతన, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శేషు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రధాన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, సన్న రకం వడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు వివరించారు.అలాగే వెలుగుపల్లి గ్రామంలో ఉన్న తాగునీటి సమస్య, వీధి లైట్ల సమస్యలను పరిష్కరించామని త్వరలో గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.గ్రామ కార్యదర్శి రఘు మాట్లాడుతూ వెలుగుపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 32 సాంక్షన్ అవ్వగా, అందులో





28 మంది నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పల్లె దవాఖాన డాక్టర్ విజయ్ మాట్లాడుతూ గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని, వచ్చిన ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షలు, వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ అవసరమైన మందులు కూడా అందజేస్తామని చెప్పారు.లైన్మెన్ శేఖర్ మాట్లాడుతూ గ్రామం లో మొత్తం 700 విద్యుత్ సర్వీసులు ఉండగా, అందులో 659 సర్వీసులకు ఉచిత విద్యుత్ అందుతున్నదని, మిగిలిన 41 కమర్షియల్ సర్వీసులు ఉన్నాయని తెలిపారు.అలాగే ప్రాథమిక మరియు హైస్కూల్ హెడ్మాస్టర్లు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.గ్రామ పెద్దలు కొంతమంది మాట్లాడుతూ ఐకేపీ సెంటర్ల నిర్వహణపై వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే రుద్రమ్మ చెరువులో కొంతమంది అక్రమంగా మోటర్లు ఏర్పాటు చేసి నీటిని వృథా చేస్తున్నారని సమస్యను ప్రస్తావించారు.ఈ విషయాలన్నింటికీ ఎంపీడీవో శేషు సమాధానాలు ఇస్తూ, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి గ్రామసభను విజయవంతంగా ముగించారు. గ్రామ సభలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మల్టీ పర్పస్ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామసభను విజయవంతనీ చేశారు

## ప్రజాపాలన గ్రామసభ కీలకం

**ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రజలు అధికారులకు సహకరించాలి**

**శాంతి భద్రతల విషయంలో ప్రజల సహకారం అవసరం**

**పానగల్ ఎస్సై కురుమయ్య ప్ర**




**వనపర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలు పానగల్ మండల పరిధిలోని బుసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభను ఉద్దేశిస్తూ పానగల్ ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి ప్రభుత్వ సంక్షేమానికి సంక్షేమం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు అనుక్షణం నిరంతరం మండలంలో ప్రజలను చైతన్యం చేస్తున్నామని ఎక్కడ కూడా శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసులు మీకోసం మేము ఉన్నాం ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరిగిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామసభలతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. రాజకీయ నాయకులు యువత మహిళలు అందరు కూడా పోలీసులకు గ్రామాలలో పట్టణాలలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి మన బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని రాజకీయాలకు వ్యతిరేకంగా పని చేయకుండా ఆరోపణలు చేయకుండా శాంతియుతంగా నిర్భయంగా పనిచేయాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుసిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ప్రసంగం ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండలంలోని అందరు అధికారులు బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గ్రామ సభ గ్రామ అభివృద్ధి నా ఎజెండా**

**సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య**




**సైదాపూర్ :** సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ ను నిర్వహించారు సర్పంచ్ రాయి చెట్టి చంద్రయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో నూతనంగా 27 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి అయ్యేలా చూస్తాము అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి వితంతు పింఛన్ వికలాంగుల పింఛన్ వృద్ధాప్య పింఛన్ అందేలా చూస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పదవ తరగతి పిల్లలతో పాటు 11వ తరగతి 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది అని విద్యార్థులకు టిఫిన్ కూడా పెట్టడం జరుగుతుంది అని తెలిపారు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఒకటి 5 కోట్ల కుటుంబాలకు ఐదు లక్షల జీవిత బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఈ యొక్క పథకం ఉద్దేశం వ్యవసాయ భూమి లేకపోయినా ఇంటి యజమాని చనిపోయినప్పుడు ఐదు లక్షల జీవితం భీమ వర్తిస్తుంది అని వ్యవసాయ భూమి ఉన్న వారికి కూడా ఈ యొక్క పథకం వర్తిస్తుంది అని సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య తెలిపారు స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ మహిళ సంఘాలు 20 గ్రూపులు కోటి 16 లక్షల 64 వేల రూపాయలు వడ్డీ లేని రుణం ద్వారా తీసుకున్న 15 గ్రూపులకు 6, లక్షల 11,000 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య, ఉప సర్పంచ్ సులోచన, స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి, కార్యదర్శి కొండల్ రెడ్డి,వార్డు నెంబర్లు వేముల సుమలత, బత్తుల మోహన్, బత్తుల స్రవంతి, ఎర్రల శంకర్, గుర్రం కుమారస్వామి, దయ్యాల శ్రీనివాస్, చంద్రమౌళి,ఏ ఎన్ ఎం,స్వర్ణలత, ఆశ వర్కర్ ఎర్రల శ్యామల, అంగన్వాడీ టీచర్ అమరావతి,స్కూల్ టీచర్ విష్ణు, ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శ్రీకాంత్, మహిళా సంఘం అధ్యక్షురాలు భాష వేణి లీల, రాయిశెట్టి రజిత, వి ఓ ఏ రజిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుడి ముంగిటకే సర్కారు పాలన

**కొడవటూరు గ్రామ సభలో సరికొత్త అధ్యాయం**



**బచ్చన్నపెట్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడవటూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ప్రజా పాలనకు ఒక నిలువుటద్దంగా నిలిచింది. సర్పంచ్ నీల కవిత మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నేరుగా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో ఏవైనా పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు రావడం శుభపరిణామమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రతి అర్హ కుటుంబానికి పారదర్శకంగా అందడమే ఈ 99 రోజుల లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టమైంది.?ముఖ్యంగా గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య, వైద్యం మరియు వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ ప్రణాళిక ఒక వేదికగా మారింది. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పాలనలో వేగం పెరిగిందని, దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి మరియు ఇతర వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సమన్వయంతో సాగిన ఈ సభ, కొడవటూరు గ్రామ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని వెనువెంటనే పరిష్కరించే ఈ విధానం నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## బిజినెస్

### మళ్లీ గోల్డ్ రేటు క్రాష్..
### ట్రంప్ ప్రకటనతో బులియన్ మార్కెట్ షేక్




వారం రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలకు మళ్లీ బ్రేక్ పడింది. అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఇరాన్‌పై భీకర యుద్ధం తప్పదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన ప్రకటన బులియన్ మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేసింది. ఈ మేరకు ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల బంగారంపై ఏకంగా రూ.1,530 తగ్గింది. దీంతో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,51,420కు చేరింది. ఆభరణాల తయారీకి వాడే పసిడి ధర రూ.1,400 మేర పతనమై రూ.1,38,800 వద్ద కొనసాగుతోంది. బంగారం బాటలోనే వెండి కూడా భారీగా క్షీణించింది. కేజీ వెండి ధరపై ఏకంగా రూ.10,000 మేర కోత పడింది. దీంతో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.2,55,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై దాడులు కొనసాగుతాయని చేసిన హెచ్చరికలతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. యుద్ధ భయాల నేపథ్యంలో డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్స్‌లో మార్పులు రావడం, ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గు చూపడం వంటి కారణాలతో బంగారం ధరలు దిగివచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం ధర తగ్గడంతో సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు..
### 1,400 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్




అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు భారత స్టాక్ మార్కెట్‌ను కుదిపేస్తున్నా యి. ఇరాన్‌పై దాడులు కొనసాగు తాయన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటనతో ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. సెన్సెక్స్ (ావనిబవలీ) 1400 పాయింట్లకు పైగా పతనమవ్వగా.. నిఫ్టీ (ఔతిటబిఎ) 22,500 మార్క్ వద్ద స్థిరంగా ఉంది. ఉదయం 9.30కి సెన్సెక్స్ 1454.53 పాయింట్లు కుంగి 71,679.79 వద్ద, నిఫ్టీ 453.9 పాయింట్ల నష్టంతో 22,222.50 వద్ద కొనసాగుతున్నాయి. నిఫ్టీలో సన్‌ఫార్మా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. జపాన్ నిక్కీ 1.4శాతం, దక్షిణ కొరియా కోస్పి 2.82శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.48శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.5శాతం మేర కుంగాయి. అమెరికా స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి.మరోవైపు, గత కొన్ని రోజులుగా క్షీణిస్తోన్న రూపాయి విలువ గురువారం భారీగా బలపడింది. నేటి ట్రేడింగ్‌లో 105 పైసలు పెరిగి 93.65 వద్ద కొనసాగుతోంది. ఇక కొన్ని రోజులుగా క్షీణిస్తోన్న రూపాయి విలువ ఇవాళ భారీగా బలపడింది. నేటి ట్రేడింగ్‌లో 105 పైసలు పెరిగి 93.65 వద్ద కొనసాగుతోంది.

# భారత టెలికాం సంచలనం
## 132 కోట్లకు చేరిన చందాదారుల సంఖ్య




భారతదేశ టెలికాం రంగం పరుగులు కొనసాగుతూనే ఉన్నాయి. ట్రాయ్ నివేదిక ప్రకారం.. ఫిబ్రవరి 2026 చివరి నాటికి దేశంలోని మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 1,321.31 మిలియన్లకు (132.13 కోట్లు) చేరుకుంది. కేవలం ఫిబ్రవరి నెలలోనే రికార్డు స్థాయిలో 7.31 మిలియన్ల కొత్త చందాదారులు నెట్‌వర్క్‌లో చేరారు. బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో చోటుచేసుకున్న భారీ వృద్ధి ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచినట్లు తెలుస్తుంది. దేశంలో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య జనవరిలో 1,052.72 మిలియన్లు ఉండగా, ఫిబ్రవరి నాటికి అది 1,059.05 మిలియన్లకు పెరిగినట్లు సమాచారం. బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 519.64 మిలియన్ల చందాదారులతో తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్లు ట్రాయ్ నివేదిక స్పష్టం చేసింది. దీని తర్వాత భారతీ ఎయిర్‌టెల్ 364.14 మిలియన్లతో రెండో స్థానంలో ఉండగా, వొడాఫోన్ ఐడియా (129.36 మిలియన్లు), బీఎస్ఎన్ఎల్ (28.70 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక వైర్డ్ బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో కూడా జియో (14.10 మిలియన్లు), ఎయిర్‌టెల్ (10.54 మిలియన్లు) ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. దేశవ్యాప్త టెలి-డెన్సిటీ92.66 శాతానికి చేరుకోగా, పట్టణ ప్రాంతాల్లో ఇది అత్యధికంగా 142.32 శాతంగా నమోదైంది. వినియోగదారులు తమకు నచ్చిన నెట్‌వర్క్‌కు మారే ప్రక్రియ కూడా వేగంగా సాగుతోంది. ఫిబ్రవరి నెలలో ఏకంగా 14.47 మిలియన్ల మంది మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం. ప్రైవేట్ టెలికాం సంస్థలు మార్కెట్‌లో 92.59 శాతం వాటాతో ఆధిపత్యం చెలాయిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థలైన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వాటా 7.41 శాతానికి పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కనెక్టివిటీ పెరుగుతుండటం టెలికాం రంగ విస్తరణకు నిదర్శనంగా కనిపిస్తుంది.

# యుద్ధం వేళ కేంద్రం మరో నిర్ణయం..
# పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఊరట




పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం దేశ ప్రజలపై పడకుండా ఉండేందుకు కేంద్రం చర్యలు ముమ్మరం చేస్తోంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న అదనపు ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన సంగతి తెలిసిందే. తాజాగా కొన్ని కీలక పెట్రో కెమికల్ ఉత్పత్తులకు దిగుమతి సుంకాన్ని మినహాయించింది. నేటి (ఏప్రిల్ 2) నుంచి జూన్ 30 వరకు ఈ మినహాయింపు అమల్లో ఉండనుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది."దేశీయ పరిశ్రమకు కీలకమైన పెట్రో కెమికల్ ముడిసరకుల లభ్యతకు ఆటంకం కలగకుండా చూడటం, దీనిపై ఆధారపడిన రంగాలపై వ్యయ ఒత్తిళ్లను తగ్గించడం, దేశంలో సరఫరా స్థిరత్వాన్ని కాపాడటం కోసం ఈ చర్యలు చేపట్టాం. అయితే, ఈ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు తాత్కాలికమే. దీనివల్ల తుది ఉత్పత్తులను కొనుగోలు చేసే వినియోగదారుల పైనా అదనపు భారం పడకుండా ఉపశమనం లభిస్తుంది" అని ఆర్థిక మంత్రిత్వశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. మిథనాల్, అన్‌హైడ్రస్ అమోనియా, డైక్లోరోమిథేన్, వినైల్ క్లోరైడ్ మోనోమర్, స్టిరేన్, పాలీ బ్యుటడిన్, స్టీరేన్ బ్యుటడిన్, అన్‌శాచురేటెడ్ పాలిస్టర్ రెసిన్స్ వంటి పెట్రో కెమికల్స్‌కు దిగుమతి సుంకాన్ని మినహాయించారు. ఈ నిర్ణయంతో ప్లాస్టిక్, టెక్స్‌టైల్స్, ఫార్మా, ఆటో, కెమికల్ రంగాలకు లాభం చేకూరనుందని కేంద్రం పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా హర్మూజ్ మీదుగా సరకు రవాణాకు అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు, గ్యాస్, ఎరువులు, ఇతర రసాయనాల దిగుమతులపై ఆందోళనలు నెలకొన్నాయి. ఫెర్టిలైజర్స్, పెట్రోలియం ఉత్పత్తులకు భారత్ ప్రధాన దిగుమతిదారుగా ఉంది.

# టీమ్ఇండియా జయహో
# '2011'కు పదిహేనేళ్లు

సరేలే ఇంతకీ అన్నిసార్లు 15 ఏళ్లు అని గుర్తు చేసుకోవాల్సినంత గొప్ప రోజు ఏంటో? అని అంటారేమో.. ఇది కచ్చితంగా భారత క్రికెట్ జట్టు సగర్వంగా తలచుకోవాల్సిన మంచి రోజు. రెండోసారి వన్డే ప్రపంచ కప్‌ను నెగ్గింది ఏప్రిల్ 2వ తేదీ 2011న. 'కెప్టెన్ కూల్' ఎంఎస్ ధోని నాయకత్వంలోని టీమ్ఇండియా ఫైనల్‌లో శ్రీలంకను చిత్తు చేసి విశ్వవిజేతగా నిలిచింది. వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో మొదటిసారి ఆసియా ఖండానికి చెందిన రెండు జట్లు తలపడటం గమనార్హం. ఇక 1983 తర్వాత మళ్లీ వన్డే ప్రపంచ కప్‌ను భారత జట్టు ముద్దాడింది. ఇవాళ్టికి 15 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఆనాటి హైలైట్స్‌ను మరోసారి గుర్తుచేసుకుందాం.

**సారథ్యం కొత్త పుంతలు**

అప్పటికే కెప్టెన్‌గా ఎంఎస్ ధోని తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. తొలి టీ20 ప్రపంచ కప్‌ను గెలిచిన సారథిగా నిలిచాడు. ఇక వన్డే ప్రపంచ కప్‌లోనూ టీమ్ఇండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. తనదైన వ్యూహాలతో జట్టును నడిపించిన ధోని (91రి: 79 బంతుల్లో).. కీలకమైన ఫైనల్‌లో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకపై సిక్స్‌తో వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను అందించాడు. అతడే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ (97: 122 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఫైనల్ మినహా టోర్నీ ఆసాంతం ధోని మిడిలార్డర్‌లో వచ్చాడు. జట్టుకు అవసరమైతే ముందుకు వచ్చైనా ఆడతానని ఫైనల్ పోరులో నిరూపించాడు. ఇక కెప్టెన్‌గానూ ఎవరి సేవలను ఎక్కడ వినియోగించుకోవాలో బాగా ఔపోశాన పట్టాడు. స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బౌలింగ్ ప్రతిభను దగ్గర్నుంచి గమనించిన ధోని.. ఒకటీ, రెండు మ్యాచులు మినహా ప్రతిసారి దాదాపు పూర్తి ఓవర్ల కోటా ఇచ్చాడు. 9 మ్యాచుల్లో 75 ఓవర్లు వేసిన యువరాజ్ 15 వికెట్లు తీశాడు. ఇటు బ్యాటింగ్‌లోనూ 300o పరుగులు చేసిన అతడే 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా నిలిచాడు. అప్పటికి యువ ఆటగాడు విరాట్ కోహ్లిని కూడా ధోని బ్యాటింగ్‌లో ప్రోత్సహించాడు.




**సచిన్‌కు అదే లాస్ట్..**

అప్పటివరకు ఐదు ప్రపంచ కప్‌లు ఆడిన క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ తన కల నెరవేరుతుందా? లేదా? అని కాస్త టెన్షన్ పడ్డాడు. వన్డే ప్రపంచ కప్ నెగ్గిన జట్టులో సభ్యుడిగా ఉండటమే అప్పటికి తనకు మిగిలిన కోరిక. అయితే, 2011 వన్డే ప్రపంచ కప్‌లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన సచిన్.. ఫైనల్‌లోనూ దూకుడు మొదలుపెట్టాడు. అయితే, 18 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. కానీ, గంభీర్‌తోపాటు ధోని రాణించడంతో టీమ్ఇండియా ఘన విజయం సాధించింది. తన కప్పు కల సాకారమైనందుకు సచిన్ భావోద్వేగానికి గురయ్యాడు. ఇక మన కుర్రాళ్లు ఆగుతారా.. సచిన్‌ను తమ భుజాలపైకెత్తుకొని స్టేడియం మొత్తం తిరిగేశారు. ఆ సంఘటన ఇప్పటికీ భారత క్రికెట్ అభిమానుల మదిలో మొదలుతూనే ఉంటుంది.

## స్పోర్ట్స్

### ఐపీఎల్‌లో ఆడేందుకు కోర్టును ఆశ్రయించిన శ్రీలంక బౌలర్




**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెటర్ నువాన్ తుషార కోర్టును ఆశ్రయించారు. ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొలంబో జిల్లా కోర్టులో అతను కేసు దాఖలు చేశాడు. ఐపీఎల్‌లో ఆడే హక్కును కల్పించాలని లంక కోర్టును అతను కోరాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లంక క్రికెట్ బోర్డు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఫిట్‌నెస్ సరిగా లేని కారణంగా తుషారకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు బోర్డు తిరస్కరించింది. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు అతనికి క్లియరెన్స్ దక్కలేదు. వాస్తవానికి 31 ఏళ్ల క్రికెటర్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. కానీ లంక బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు అతను కోర్టును ఆశ్రయించాడు. ఏప్రిల్ 9వ తేదీన ఈ కేసుపై విచారణ జరగనున్నది.

## అందాలతో కట్టిపడేస్తున్న హీరోయిన్



నటన కంటే అందాలతో ఎక్కువ శాతం ప్రేక్షకులను అలరించిన బ్యూటీలలో నిధి అగర్వాల్ ఒకరు. ఈమె 'సవ్యసాచి' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఆ తర్వాత 'మిస్టర్ మజ్ను'లో మెరిసింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఈ హీరోయిన్‌కు మొదటి విజయం ఇస్మార్ట్ శంకర్ ద్వారా దక్కింది. ఇందులో తన నటనతో పాటు గ్లామర్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత ఈమెకు వరుసగా తెలుగు క్రేజీ చిత్రాల్లో అవకాశాలు రావడం ప్రారంభమైంది. ఇప్పటివరకు ఈమె అనేక చిత్రాల్లో నటించినా, భారీ విజయాలు మాత్రం పెద్దగా అందుకోలేకపోయింది. కొంతకాలం క్రితం ఈమె ప్రభాస్ హీరోగా రూపొందిన 'రాజా సాబ్' చిత్రం ద్వారా ప్రేక్షకులను పలకరించింది. భారీ అంచనాల నడుమ సంక్రాంతికి విడుదలైన ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇకపోతే, ఈ బ్యూటీ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ లుక్‌లో ఉన్న కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అందులో ఈమె మెరిసే లేత బంగారు రంగు స్లీవ్‌లెస్ గౌను ధరించింది. ఆ డ్రెస్‌పై ఉన్న చెంకీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే నల్లటి కురులు ఈమె అందాన్ని మరింత హైలైట్ చేశాయి. ఈ ఫోటోలలో ఈమె తన అందాన్ని మరింత హైలైట్ చేసేలా స్టైలిష్ స్టిల్స్ ఇచ్చింది. ముఖ్యంగా ఎద అందాలు ఫోకస్ అయ్యేలా ఈ నటి ఫోటోలకి పోజులు సోషల్ ఇవ్వడంతో ఈ పిక్స్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ప్రశాంతమైన జీవితం కోసం ఈ ఎనిమిది రూల్స్ తప్పవు



స్టార్ బ్యూటీ సమంత తాజాగా తన మార్నింగ్ రొటీన్‌ను అభిమానులతో పంచుకుంది. 'పవర్ మార్నింగ్' అనేది తన జీవితాన్ని ఎంతగానో మార్చిందని చెప్పుకొస్తూ.. 'ఉదయం ప్రశాంతంగా మొదలైతే మిగిలిన రోజంతా ఉత్సాహంగా ఉంటుందని నమ్ముతా. ఇప్పటివరకూ ఎన్నో మార్నింగ్ రొటీన్స్‌ను ఫాలో అయ్యా. చివరకు ఒక సులభతరమైన ఫార్ములాకు అలవాటు పడ్డా. అది ఉపయోగపడింది. అదే నా పవర్ మార్నింగ్. నిద్రలేచే సమయానికి ఒత్తిడికి గురి చేసే హార్మోన్లు ఎక్కువ స్థాయిలో ఉంటాయి. ఇది ఎవరికైనా సాధారణం. కాబట్టి, నిద్ర లేచిన వెంటనే మనం ఏం చేస్తున్నామనేది ముఖ్యం. చాలామంది ఫోన్లు పట్టుకుంటారు. మెయిల్స్ చూడటం, వర్క్ గురించి ఆలోచిస్తారు. దీనివల్ల ఉదయాన్నే మరింత ఒత్తిడికి గురవుతారు.. కానీ ప్రశాంతమైన జీవనం కోసం ఈ ఎనిమిది రూల్స్ ఫాలో అవ్వాలి. నిద్ర లేచిన తర్వాత ఒక గంట పాటు ఫోన్ వాడకపోవడం, ఐదు నిమిషాలు ధ్యానం, సూర్యరశ్మి తగిలేలా కూర్చోవడం, గోరువెచ్చటి నీళ్లలో పసుపు, నిమ్మరసం కలిపి తాగడం, ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్, 11 గంటలలోపే వర్కౌట్లు చేయాలి. ఆ రోజు ఏం సాధించాలనుకుంటున్నామనేది నిర్ణయించుకుని ఒక పుస్తకంలో రాసుకోవాలన్నారు. జీవితంలో మార్పు కావాలనుకునేవారు 21 రోజులపాటు దీనిని ఫాలో అవ్వండి' అంటూ తెలిపింది.

## మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్..



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'ఔఃఐ111' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ప్రజెంట్ ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతుండగా.. బాలయ్య మరో రెండు ప్రాజెక్టులు లైన్‌లో పెట్టినట్లు టాక్. ఇప్పటికే టాలీవుడ్ యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఓ సినిమా ఓకే చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు టాక్. అయితే.. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాకపోగా.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుపై ఊహాగణాలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు నిర్మాత సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో, దర్శకుడు విజయ్ కనకమేడలతో మరో సినిమా చేయడానికి బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ కొత్త ప్రాజెక్ట్ వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలయ్యే అవకాశముండగా, అధికారిక ప్రకటన త్వరలో రానుందని ఫిలిమ్ వర్గాల నుంచి వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. అనౌన్స్‌మెంట్ కోసం వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

## బ్లాక్ బస్టర్ సీక్వెల్‌పై క్రేజీ అప్డేట్



'చాంపియన్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మలయాళ కుట్టి అనస్వర రాజన్.. మొదటి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేసింది. రోషన్ మేక హీరోగా నటించిన ఈ చిత్రంలో అనస్వర నటనకు, డ్యాన్స్‌కు విమర్శకుల ప్రశంసలు అందాయి.ఇప్పుడు ఈ అమ్మడు తన కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ చిత్రం సీక్వెల్‌తో రాబోతున్నది. సౌత్ ఇండియాలో ఒకప్పుడు సంచలన విజయం సాధించిన '7/ఉ బృందావన్ కాలనీ' చిత్రానికి సీక్వెల్‌గా '7/ఉ బృందావన్ కాలనీ 2' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రెస్టేజియస్ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత ఈ ప్రేమకథకు కొనసాగింపుగా వస్తున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. ఈ మేరకు ఫిలిమ్ నగర్ నుంచి అందుకున్న సమాచారం ప్రకారం.. 7/ఉ బృందావన్ కాలనీ 2 చిత్రానికి సంబంధించిన షూట్ 80% కంప్లీట్ కాగా.. దీనికి ఈ సమ్మర్ స్పెషల్‌గా జులైలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నరట మేకర్స్. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. కాగా.. మొదటి భాగంలో హీరోగా నటించిన రవికృష్ణనే ఈ సీక్వెల్‌లో కూడా హీరోగా నటిస్తున్నాడు.



## 'వాల్మీకి రామాయణం' నుంచి క్రేజీ అప్‌డేట్.. హనుమాన్ జయంతి స్పెషల్ పోస్టర్ రిలీజ్!

హనుమాన్ జయంతి సందర్భంగా పలు సినిమా అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ్' నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. అయితే ఇదే కాకుండా బాలీవుడ్ నుంచి మరో రామాయణ్ సినిమా తెరకెక్కుతుంది. 'వాల్మీకి రామాయణం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. నేడు హనుమాన్ జయంతి కానుకగా సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. గత నెలలో శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కేవలం శ్రీరాముడి పాదాలను మాత్రమే చూపించి సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్ర బృందం, తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో శ్రీరాముడి పట్ల హనుమంతుడికి ఉన్న అచంచలమైన భక్తి, వినయాన్ని ఎంతో అద్భుతంగా ఆవిష్కరించింది. ఈ పోస్టర్ చూస్తే రామాయణాన్ని సాంస్కృతిక విలువలకి అద్దం పట్టేలా తెరకెక్కిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ చిత్ర విశేషాల్లోకి వెళితే, జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకురాలు భావనా తల్వార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అలాగే భారతీయ సినిమాలోని దిగ్గజాలు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, సినిమాటోగ్రాఫర్ వినోద్ ప్రధాన్ మరియు ఆస్కార్ గ్రహీత, సౌండ్ డిజైనర్ రసూల్ పూకుట్టి వంటి ప్రముఖులు ఈ సాంకేతిక బృందంలో ఉన్నారు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది ఈ చిత్రానికి కథను అందిస్తుండగా.. ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com